# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 78
పేజీలు : 08 | వెల: రూ.5/-
మంగళవారం
డిసెంబర్ 10, 2024
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




## రాహుల్, ప్రియాంకను కలిసిన సీతక్క

వయనాడ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా శుభాకాంక్షలు

8లో..



## నిర్మించారు.. వదిలేశారు

- రూ.2కోట్ల ప్రజా ధనం వృథా
- స్మార్ట్ సిటీలో భాగంగా యాంత్రీకృత దోబీఘాట్ నిర్మాణం
- గతేడాది సెప్టెంబర్ 9న ప్రారంభం
- ఇప్పటికీ ఎవరికి కేటాయించని అధికారులు
- పాడైపోతున్న యంత్రాలు పట్టించుకోని పాలకులు



వివరాలు 2లో..

రజకుల కష్టాలు గట్టెక్కించాలన్న లక్ష్యంతో వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయానికి కూతవేటు దూరంలోని పోతన నగర్ లో నిర్మించిన ఆధునాతన యాంత్రీకృత దోబీఘాట్ అధికారులు, పాలకులు నిర్లక్ష్యంతో వెలవెలబోతోంది. సుమారు రూ.3కోట్లతో నిర్మించిన ఈ దోబీఘాట్ ను గతేడాది సెప్టెంబర్ 9న అప్పటి పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అట్టహాసంగా ప్రారంభించారు. అధునాతన యంత్రాల ద్వారా కేవలం గంటన్నర వ్యవధిలోనే బట్టలు ఉతకడం, ఆరబెట్టడం, స్ట్రీమింగ్ విధానంలో ఐరన్ చేయడం చకచకా జరిగిపోతాయని, దీని ద్వారా వంద మందికి ప్రత్యక్షంగా, మరికొంత మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందంటూ అధికారులు ప్రకటించినా అది కార్యరూపం దాల్చలేదు. అయితే వీటిని ఎవరికి కేటాయించాలన్న అంశంలోనే సందిగ్ధత నెలకొన్నట్లు తెలుస్తోంది. బీసీ కార్పొరేషన్ ద్వారా రజక కుల వృత్తి దారులకు కేటాయిస్తారా లేక స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. దీంతో ప్రారంభోత్సవం నాడు తెరుచుకున్న దోబీఘాట్ షట్టర్ మళ్లీ ఇంతవరకు తెరుచుకోలేదు. పరిస్థితి ఇలాగే కొనసాగితే అత్యాధునిక యంత్రాలు పాడైపోయే ప్రమాదం ఉందని పలువురు రజకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

– వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి



8లో..

## ఎయిర్ పోర్ట్ పనులను త్వరగా ప్రారంభించాలి

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- కేంద్ర విమానయాన శాఖ మంత్రికి వినతి



## ఆశాను పరామర్శించిన 'సిరికొండ'

పోలీసుల దాడిలో గాయపడి, ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆశా వర్కర్ ను శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమెకు ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.18 వేలకు జీతం పెంపు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశాల న్యాయమైన డిమాండ్ లు నెరవేరే వరకు శాసన మండలిలో తాను కూడా గొంతుక అవుతానని హామీ ఇచ్చారు.

- వరంగల్ వాయిస్, హైదరాబాద్



8లో..

## అధిక శబ్దం చేస్తే కేసులే..

- ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ
- 263 సైలెన్సర్ల ధ్వంసం



2లో..

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

# నిర్మించారు.. వదిలేశారు






- రూ.2కోట్ల ప్రజా ధనం వృథా
- స్మార్ట్ సిటీలో భాగంగా యాంత్రీకృత దోబీఘాట్ నిర్మాణం
- గతేడాది సెప్టెంబర్ 9న ప్రారంభం
- ఇప్పటికీ ఎవరికి కేటాయించని అధికారులు
- పాడైపోతున్న యంత్రాలు
- పట్టించుకోని పాలకులు

**వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి :** తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 141 మునిసిపాలిటీల్లో రూ.282 కోట్లతో ఆధునిక దోబీఘాట్లు నిర్మించేందుకు గత ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయానికి కూతవేటు దూరంలోని పోతన నగర్ లో గతంలో ఉన్న మాన్యువల్ దోబీఘాట్లను తొలగించి వాటి స్థానంలో అత్యాధునిక దోబీఘాట్ ను నిర్మించారు. అయితే అసెంబ్లీ ఎన్నికలకు ముందు అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ గతేడాది సెప్టెంబర్ 9న అట్టహాసంగా ప్రారంభించారు. అయినప్పటికీ ఇప్పటివరకు దానిని ఎవరికీ కేటాయించక పోవడంతో నిరుపయోగంగా మారుతోంది.

### గంటన్నర వ్యవధిలో..

గ్రేటర్ వరంగల్, స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో రూ.2కోట్లతో అత్యాధునిక దోబీఘాట్ ను నిర్మించారు. ఇందులో 30 కేజీల సామర్థ్యం కలిగిన తొమ్మిది హారిజాంటల్ వాషింగ్ మిషన్లు, తొమ్మిది డ్రయర్లు, 12 ఐరన్ బాక్స్ లను ఇందులో ఏర్పాటు చేశారు. ఈ మిషన్ల ద్వారా 50 నిమిషాల్లో బట్టలు ఉతికే ప్రక్రియ పూర్తి అవుతుంది. ఉతికిన వాటిని స్పిన్నర్ లో వేయడంతోపాటు అక్కడి నుంచి ప్రత్యేక ట్రాలీల ద్వారా డ్రయర్ లో ఆరబెడతారు. ఆ తర్వాత స్ట్రీమింగ్ విధానంలో ఐరన్ చేస్తారు. మొత్తం గంటన్నర వ్యవధిలో ఉతకడం, ఆరబెట్టడం, ఐరన్ చేయడం పూర్తి అవుతుంది. ఇలా ఒక దఫాలో 675 పీస్ లు, రోజుకు 9,720 పీసులు పూర్తి చేస్తుంది. అయితే దీని ద్వారా వంద మందికి ప్రత్యక్షంగా మరికొంత మందికి పరోక్షంగా ఉపాధి అభిస్తుందని భావించారు.

### స్పష్టత కరువు..

అత్యాధునిక దోబీఘాట్ ద్వారా కుల వృత్తినే నమ్ముకున్న రజకులకు శ్రమ తగ్గడంతోపాటు సమయం కూడా ఆదా అవుతుందని అందరూ భావించారు. సాంకేతికత కలిగిన యంత్రాలు, సకల సౌకర్యాలతో నిర్మించి దోబీఘాట్లతో తమ కష్టాలు తీరుతాయని భావించిన రజకులు ఆశలు అడియాశలయ్యాయి. అయితే కోట్లు ఖర్చు చేసి నిర్మించిన దోబీఘాట్లను ఎవరికి కేటాయించాలో పాలకవర్గం, అధికారుల్లో స్పష్టత లేకపోవడంతో గత సంవత్సర కాలంగా నిరుపయోగంగానే ఉంటున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారుల స్పందించి దోబీఘాట్ ను ఉపయోగంలోకి తీసుకురావాలని రజకులు కోరుతున్నారు. లేకుంటే అందులోని యంత్రాలు ఉపయోగించకముందే పాడైపోయే అవకాశం ఉంటుందంటున్నారు. ఈ దిశగా చర్యలు చేపట్టాలంటున్నారు.

## ఎన్ హెచ్ఎం ఉద్యోగుల ఆందోళన

**భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన**



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నిన్నటి రోజున బలవన్మరణానికి గురైన భరత్ ఎస్ టీఎల్ఎస్ కు సంఘీభావంగా మంగళవారం భోజన విరామ సమయంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ హెచ్ఎం ఆల్ క్యాడర్స్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అందులో భాగంగా ఎంజీఎంలో జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు నిరసన చేపట్టారు. భరత్ కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా, పీఎఫ్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని జాతీయ ఆరోగ్య మిషన్ కాంటాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ఎం ఎంజీఎం హాస్పిటల్ వరంగల్ జిల్లా ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ డైక్ మేనేజర్ మెరుగు అనిల్ కుమార్, ఫిజియోథెరపిస్ట్ పవన్ కుమార్, సోషల్ వర్కర్ లావణ్య, ఆడియాలజిస్ట్ వనజ, స్టాఫ్ నర్స్ హేమ, ఎస్ఎన్ సీయూ డాటా ఎంట్రీ ఆపరేటర్స్ బి.మురళి, పృద్వి, ఎన్ఆర్ సీ కౌన్సిలర్ టి.రోహిణి, సింధుజ, సపోర్టింగ్ స్టాప్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహా పడి పూజ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండలోని శ్రీ పద్మాక్షి అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం పద్మాక్షి దేవాలయం ఆవరణలో గురు స్వాములు కొండ శ్రీనివాస్, తుమ్మేటి బుచ్చిరాజు, పోలు లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ మహా పడి పూజలో అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహా పడి పూజ అనంతరం మహా అన్న ప్రసాద వితరణ నిర్వాహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు నాగిళ్ల శంకర్ శర్మ, డప్పు శీను, పెట్టం గంగధర్, నంద నరసయ్య, లక్ష్మీనారాయణ, వరుణ్ రెడ్డి తదితర అయ్యప్ప మాలధార స్వాములు కనుకుంట్ల రవికుమార్, దశరథ్ కుమార్, మనోహర్, కుమారస్వామి, తోట ప్రకాష్, తోట శ్రీనివాస్, బొల్లం అశోక్, బండారి మహేందర్, నాగరాజు, శ్రీకాంత్, సదానందం, విక్రమ్ తదితర భక్తులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**వరంగల్ వాయిస్, క్రైం :** చాలా కాలంగా కోర్టులో పెండింగులో ఉన్న కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. ఈ మేరకు జాతీయ లోక్ అదాలత్ ప్రచార పోస్టర్‌ను మంగళవారం ఆయన అవిష్కరించారు. ఈ నెల 14న జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అధ్వర్యంలో అన్ని కోర్టుల్లో లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ లోక్ అదాలత్ ద్వారా రాజీకి అర్హమైన క్రిమినల్ కేసులతో పాటు సివిల్ కేసులు, భూ వివాదాలు, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్‌ఫండ్ కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, వైవాహిక కేసులు, తగాదాలు, అన్ని రకాల ట్రాఫిక్ కేసులకు సత్వర పరిష్కారం లభిస్తుందన్నారు. ఇరువర్గాల లోక్ అదాలత్‌ను సద్వినియోగించుకొని సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమములో ఏఎస్పీ మనాన్ భట్, అదనపు డీసీపీ రవి, సీసీఆర్‌బీ ఇన్స్‌స్పెక్టర్లు శ్రీధర్ రావు, శ్రీనివాస్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి మొబైల్ అప్పగింత

**వరంగల్ వాయిస్, రేగొండ :** సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను గుర్తించి మంగళవారం బాధితుడికి అప్పగించినట్లు రేగొండ ఎస్సై ఎన్.సందీప్ కుమార్ తెలిపారు. దసరా రోజున రమేష్ తన మొబైల్ ను పోగొట్టుకున్నాడు. ఈ విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కానిస్టేబుల్ ప్రవీణ్ సీఈఐఆర్ పోర్టల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న ఫోను గుర్తించి బాధితునికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా తమ సెల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై ఎన్.సందీప్ కుమార్ తెలిపారు. ఫోను విలువ దాదాపు రూ.18 వేలు ఉంటుందని వెల్లడించారు. ఈ సందర్భంగా బాధితుడు పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలి

### ➲ కేంద్ర రైల్వే మంత్రిని కోరిన దాస్యం, వద్దిరాజు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై కేంద్ర రైల్వే మంత్రిని మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎంపీ వద్దిరాజ్ రవిచంద్ర, ఇతర నాయకులతో కలిసి మంగళవారం ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను వారి కార్యాలయంలో ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు, రైల్వే డివిజన్, ఇతర డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను దాస్యం వినయ్ భాస్కర్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర రైల్వే మంత్రితో దాస్యం మాట్లాడుతూ 60 ఏండ్ల స్వరాష్ట్ర స్వప్నం ఎలాగో 40 ఏండ్ల కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల కల అని తెలిపారు. నాడు ఉద్యమ సమయంలో శ్రీకృష్ణ కమిటీ కి కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందని, నాటి ఉద్యమ నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, నాటి పార్లమెంట్ సభ్యులు, మేము కలిసి విభజన చట్టంలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు, ట్రైబల్ యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని పొందుపర్చేలా ఒత్తిడి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. న్యాయంగా కాజీపేటకు రావలసిన కోచ్ ఫ్యాక్టరీ పలు రాష్ట్రాలకు తరలిపోయిన తీరును వివరించారు. వివిధ దశల్లో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం కలిసి వచ్చే ఉద్యమ శక్తులతో కలిసి చేసిన పోరాటాన్ని, కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కావాల్సిన స్థలాన్ని సైతం కేసీఆర్ హయాంలోనే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి అప్పగించిందన్న విషయాన్ని గుర్తు చేశారు. కాజీపేట రైల్వే జంక్షన్ ను డివిజన్ స్థాయికి త్వరిత గతిన అప్ గ్రేడ్ చేయాలని కోరారు. కాజీపేట రైల్వేస్టేషన్ లో కొన్ని రైళ్లు ఆల్ట్ జరగాలని, ఫ్లాట్ ఫామ్స్ పెంచాలని, ఎక్కువ బడ్జెట్ కేటాయించాలని కోరారు. వరంగల్ లో ఉన్న రైల్వే స్టేడియాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రకటనను స్వాగతిస్తున్నామని, ప్రజల అభీష్టాన్ని అర్థం చేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ... కోచ్ ఫ్యాక్టరీ, డివిజన్ ఏర్పాటును సాధ్యమైనంత త్వరగా చేపట్టాలి కోరారు. 60 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలన్నారు. కాజీపేట ఐటీఐ కాలేజీ విద్యార్థులకు స్థానికంగా అప్రెంట్‌షిప్ కల్పించాలని కోరారు. చిరువ్యాపారులకు వెండింగ్ జోన్లు కట్టించాలని, బోడగుట్ట ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. నిర్మాణంలో ఉన్న ఫాతిమా బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా రైల్వే శాఖ చర్యలు ఉండాలని కోరారు. రైల్వే సమన్వయం, ఇతర సహకారం అందించాలన్నారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో 47 కార్పొరేటర్ సంకు నర్సింగ్, సీనియర్ నాయకులు నార్ల గిరి రమేష్, కొండ్ర శంకర్, దువ్వ కనకరాజు, బరిగెల వినయ్, గబ్బెట శ్రీనివాస్ ఉన్నారు.

# ఎన్ హెచ్ఎం ఉద్యోగుల ఆత్మహత్యలపై సంతాపం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** గత అనేక సంవత్సరాలుగా నిర్మల్ జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ స్కీంలో ఎన్టీఈపీ టీబీ డిపార్ట్ మెంట్ లో ఎస్ టీఎల్ఎస్ గా విధులు నిర్వహిస్తున్న బకులాభరణం భారత్ కాంట్రాక్ట్ ఉద్యోగం రెగ్యులర్ కావట్లేదని, జీవో 510లో అన్యాయం జరిగిందని ఆవేదనకు గురై మనస్తాపం చెంది తన చావుతో అయినా ప్రభుత్వంలో చలనం రావాలని ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డారు. గత వారంలో శిరీష అనే ఫార్మసిస్టు నేషనల్ హెల్త్ మిషన్ ఆర్ బీఎస్కేలో పనిచేస్తూ తీవ్ర ఒత్తిడికి గురై ఆత్మహత్య చేసుకున్న విషయం అందరికీ విధితమే. వారిద్దరికీ మంగళవారం వరంగల్ డీఎంహెచ్ఓ కార్యాలయంలో నేషనల్ మిషన్ లో పనిచేస్తున్న ఉద్యోగులు వారి ఆత్మకు శాంతి కలగాలని ఒక నిమిషం మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఇందులో వరంగల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఐ ప్రకాష్, ఆర్బీఎస్కె మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ గుండా రవీందర్, డాక్టర్ నాగేశ్వర్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సుమన్, డాక్టర్ మధుల, ఏఎన్ఎంలు ఫార్మసిస్టులు పాల్గొన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న 17500 మంది ఉద్యోగులకు ఎలాంటి హెల్త్ ఇన్సూరెన్స్ కానీ, ఎక్స్ గ్రేషియా , వారి కుటుంబాలను ఆదుకోవడానికి ఉద్యోగాలు కూడా వారి పిల్లలకు ఇవ్వడం లేదన్నారు. కాబట్టి, దయచేసి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమాన పనికి సమాన వేతనం, గ్రాస్ శాలరీ లేదా క్రమబద్ధీకరణ చేయగలరని ప్రభుత్వానికి విన్నవించారు.

# కాంగ్రెస్ వి ఆరు గ్యారెంటీలు 66 అబద్ధాలు




**వరంగల్ వాయిస్, పరకాల :** కాంగ్రెస్ ఏడాది పాలన ఆరు గ్యారెంటీలు 66 అబద్ధాల లాగా ఉందని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ విజయ చందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. బీజేపీ బైక్ ర్యాలీ సాయి బాబా ఆలయం నుండి బస్టాండ్ కూడలి వరకు నిర్వహించి కార్నర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, బీజేపీ కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ఆరు గ్యారెంటీలని ప్రజలకు ఆశ చూపి 66 అబద్ధాలతో రాష్ట్ర పరిపాలన నెట్టుకొస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలకే పరిమితమైందని వాటిని అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. ప్రతి పథకాన్ని వాయిదా వేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీలను వాడుకుంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గొట్టిముక్కుల రాంబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, బుజ్జ సత్యనారాయణ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంతి లాల్, రాష్ట్ర నాయకులు దేవనూరి మేఘనాథ్, జిల్లా కార్యదర్శి ఎర్ర రామన్న, పరకాల మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, మాజీ సర్పంచ్ సిరంగి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్ రెడ్డి, పగడాల రాజ్ కుమార్, కంది క్రాంతి, రాజు వీర్, పరకాల నియోజకవర్గ మండల అధ్యక్షుడు పరకాల ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్, పరకాల ఉపాధ్యక్షులు మిరుదొడ్డి నరేష్, చందుపట్ల రాజేందర్ రెడ్డి, దగ్గు విజేందర్ రావు, బాసాని సోమరాజు, సీనియర్ నాయకులు దంచరాల సత్యం, భాస్కరాచారి, బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఏసీపీని కలిసిన బీఆర్ఎస్ నేతలు



**వరంగల్ వాయిస్, పరకాల :** ఇటీవల పరకాల నూతన ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన చిర్ర సతీష్ బాబును పరకాల ఆయన కార్యాలయంలో బీఆర్ఎస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి(చందు), మాజీ వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడే తిప్పర్తి సాంబశివ రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు భీముడి నాగిరెడ్డి, పోషాల అశోక్ గౌడ్, శనిగరపు భద్రయ్య, చాగంటి రమేష్, కొమ్ముగాజు రాజు తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మకంటి రాజేందర్ కు సేవా రత్న అవార్డు



**వరంగల్ వాయిస్, గణపురం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో ఆర్టిజన్ కార్మికుడికి సేవా రత్నం జాతీయ అవార్డు కు ఎంపిక చేశారు. సేవా రత్నం నేషనల్ అవార్డు-2024 సంవత్సరానికి గాను, ప్రముఖ సంఘ సేవకులు బొమ్మకంటి రాజేందర్ ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ ప్రకటించింది. అవార్డు సెలెక్షన్ కమిటి నేషనల్ చైర్మన్, బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్ లోని బహుజన సాహిత్య అకాడమి జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, రచయితలకు, కవులకు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు. ఈ సంవత్సరం డిసెంబర్ 15న దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే బహుజన సాహిత్య అకాడమి 5వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా సేవా రత్న నేషనల్ అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు. ఆల్ ఇండియాలోని 27 రాష్ట్రాల నుంచి సుమారుగా 1000 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కు హాజరవుతారని తెలియజేశారు. ఈ ఆవార్డ్ లెటర్ అందజేసిన వారిలో బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎం.గౌతమ్, రాష్ట్ర కో-ఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు, అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ చిలువేరు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడలు ప్రారంభం



**వరంగల్ వాయిస్, గణపురం :** మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో మంగళవారం మండల సీఎం కప్-24 క్రీడలు ప్రారంభమయ్యాయి. మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్.భాస్కర్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, స్పెషల్ ఆఫీసర్ కుమారస్వామి, ఎస్సై రేఖ అశోక్, హెచ్ఎం సతీష్, గ్రామ కార్యదర్శి విజేందర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రేపాక రాజేందర్, కాంగ్రెస్ నాయకులు ఏ.కుమార్, బి.అశోక్, ఎం.శివశంకర్ గౌడ్, వి.కృష్ణ, ఎం.మల్లికార్జున్, డి.దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులను క్రీడల్లో పాల్గొనందుకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు అభినందించారు.

# 42 శాతం వాటా పెంచాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట మేరకు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతానికి వాటా పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో స్థానిక బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనాభాలో సగభాగమైన బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడి పోతున్నారని బీసీల హక్కుల కోసం అనేక పోరాటాలు చేస్తున్నామని, కామారెడ్డి డిక్లరేషన్లు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని గతంలో 12 రోజుల ఆమరణ దీక్ష చేసిన తర్వాత కుల గణన చేపట్టారని, ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల్లో 42శాతానికి శాతానికి వాటా పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలు రూ.7600 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు బకాయిల విడుదల కోసం డిగ్రీ, పిజీ, ఇంటర్ కళాశాలలు రెండుసార్లు స్వచ్ఛందంగా 5-5 రోజులు బంద్ ప్రకటించాయని, రాష్ట్ర ప్రభుత్వం వారిని నమ్మబలికి ఫీజులు చెల్లించకపోవడం సిగ్గుచేటన్నారు. ఫీజుల బకాయిలు చెల్లించకపోవడం వల్ల బడ్జెట్ విద్యాసంస్థలు మూతపడుతున్నాయని, విద్యాసంస్థల యజమానులు అప్పుల బాధలతో ఇబ్బంది పడుతున్నారని, దీంతో విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలు బీసీలకు 42 శాతానికి వాటా పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16న హనుమకొండ జిల్లా కేంద్రంలో ఒకరోజు నిరసన దీక్షను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వ్యాసబట్టు మధుసూదన్ రాజు, హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా దురిషెట్టి చందు, వరంగల్ జిల్లా అధ్యక్షులుగా గజవెల్లి మనోహర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జినుకల లక్ష్మణరావు, డివిజనల్ అధ్యక్షులుగా మహేందర్, కాజీపేట మండల అధ్యక్షులుగా గుర్రపు కరుణాకర్, కమలాపూర్ మండలాధ్యక్షులుగా వెన్నం రాజేందర్ నియమించినట్లు ప్రకటించారు.

## చిరుధాన్యాలతో చిన్నారులకు ఆరోగ్యం




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పిల్లలు జంక్ ఫుడ్ బారిన పడకుండా అవగాహన కల్పించి వారిని చిరు ధాన్యాలు వైపు మొగ్గు చూపేలా రికార్డ్ మిల్లెట్ హబ్ నిర్వాహకులు చేస్తున్న ప్రయత్నం అభినందనీయమని సెయింట్ పీటర్స్ హైస్కూల్ కరస్పాండెంట్ గోపు జైపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం తమ పాఠశాలలో ఏర్పాటు చేసిన "చిరుధాన్యాలతో చిన్నారులకు చిరుతిళ్లు" కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. చిరుధాన్యాలు ఆరోగ్యానికి వరమని ప్రతి ఒక్కరు చిరుధాన్యాలను తమ ఆహారంలో భాగంగా చేసుకొని ఆరోగ్యకరంగా జీవించాలని పలికారు. రకరకాల మిల్లెట్స్ స్నాక్స్ ను పిల్లలు ఎంతో ఆసక్తిగా కొనుగోలు చేసి రుచి చూసి ఆనందించారు. ఈ కార్యక్రమంలో రికార్డ్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు కుసుమ సురేష్, మిల్లెట్ కుకింగ్ ఎక్స్పర్ట్ కుసుమ కవిత, ప్రముఖ సామాజికవేత్త మిల్లెట్ ప్రమోటర్ నిమ్మల శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్పీఎస్ రాష్ట్ర కమిటీలో పలువురికి చోటు



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కమిటీలో జయశంకర్ భూపాలపల్లికి చెందిన పలువురికి అవకాశం కల్పించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. టీఆర్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తౌటం ప్రభాకర్, కార్యదర్శిగా భాగవతం భిక్షపతి, జాయింట్ సెక్రటరీ గాదె రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అడ్డగట్ల శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కొలిపాక ప్రసాద్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం తక్షణమే అమలు వస్తుందని పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన నాయకులకు రాష్ట్ర కమిటీలో ప్రాతినిధ్యం కల్పించడం పట్ల జిల్లా కన్వీనర్ ఎలగొండ రాజేంద్రప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.

## చేనేత కార్మికులకు సన్మానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కొండా దంపతుల ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కొత్తవాడ 23వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ లీడర్ మంత్రి కమలాకర్ నేత అధ్యక్షతన తెలంగాణ ప్రదాయిని సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా చేనేత కార్మికుల మధ్యన జరిగాయి. ఈ కార్యక్రమంలో కేక్ కట్టింగ్ చేసి చేనేత కార్మికులకు శాలువాలతో సన్మానం చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొక్కుల సతీష్ నేత, దొంతుల రాజేష్ నేత, తాటి సంపత్ నేత, మెరుగు ప్రసాద్ నేత, కల్లిపెల్లి రాజా సమ్మయ్య నేత, కూచన సారయ్య నేత మొదలగు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణము భారత్ రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చిత్ర పటానికి పాలాభిషేకం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణం బీఆర్ఎస్ నాయకులు, పరకాల మండలం అధ్యక్షులు, నడికూడ మండలం అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరకాల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, నడికూడ మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దూరిశెట్టి చందు, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించడం దురదృష్టకరమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ దుశ్చర్యకు తెలంగాణ తల్లి కన్నీళ్లు పెడుతుందని, ఉద్యమ తల్లిని నేడు కాంగ్రెస్ తల్లిగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నడికూడ, పరకాల మండలం, పట్టణం, సమన్వయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, నాయకురాలు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, అనుబంధ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ పేరుతో రైతులకు కాంగ్రెస్ ధోకా

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండల కేంద్రంలోని ఐఓబీ, పీఎన్ బీ, డీసీసీబీ బ్యాంకులకు మాజీ మంత్రి ఎర్రబెల్లి స్వయానా వెళ్లి తమ శాఖ రుణమాఫీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఐఓబీ పరిధిలో రైతులు 450 మంది రైతులు పెండింగ్ లో ఉండగా కేవలం 22 మందికి మాత్రమే క్లియరెన్స్ వచ్చిందని బ్యాంకు సిబ్బంది తెలిపారు. పీఎన్ బీ బ్యాంక్ లో 456 మంది రైతులకు 356 మందికే మాఫీ అయ్యాయని బ్యాంక్ అధికారులు చెప్పారు. డీసీసీబీ బ్యాంకులో 4000 మంది రైతులకు రూ. 25 కోట్లు ఋణం ఉండగా కేవలం 14 కోట్లు మాత్రమే మాఫీ అయ్యాయని బ్యాంక్ అధికారులు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ రైతు రుణమాఫీ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతన్నలను మోసగించడం తప్ప ఆచరణలో మాత్రం అమలు చేయలేదన్నారు. రైతుబంధుకు రాం..రాం.. చెప్పి రైతు రుణమాఫీ పేరుతో అనేక ఆంక్షలు విధించి రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని రైతన్నలకు సూచించారు.

## ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు తెలపండి

### ➲ అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12 లోపు తెలియజేయాలని అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి రాజకీయ పార్టీలను కోరారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టర్ పర్యవేక్షణలో ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ నెల 7న జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో ముసాయిదా జాబితాను ప్రకటించామని గుర్తు చేశారు. జిల్లాలో మొత్తం 210 గ్రామ పంచాయతీలు, 1986 వార్డులు ఉండగా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ 1986 పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదా జాబితాను రూపొందించామని వివరించారు. ఈ ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 12 వ తేదీలోపు తెలుపవచ్చని, 12న అన్ని మండలాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీఓలు నిర్వహించే సమావేశంలోనూ అభ్యంతరాలు స్వీకరిస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను 13న పరిష్కరించడం జరుగుతుందని, జిల్లా పాలనాధికారి ఆమోదం అనంతరం ఈ నెల 17న అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో తుది పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటించబడుతుందన్నారు. ఈ సమావేశంలో డీపీఓ లక్ష్మి రమాకాంత్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ శ్రీనివాస్, బీజేపీ నిశాంత్, ఎఐఎంఐఎం సుభాని, వైఎస్ఆర్‌సీపీ రజినీకాంత్, టీడీపీ శ్యామ్, సీపీఎం వెంకట్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి రుణం తీర్చుకుంటాం

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** మార్పు తీసుకొస్తామని ఎన్నికల సమయంలో ఊదరగొట్టి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అనేక ప్రజా అసహించుకునే చర్యలు చేపట్టుతుందని మాజీ ఎంపీపీ ధరంసోత్ బాలు నాయక్ అన్నారు. మండల కేంద్రంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గోన్ని తెలంగాణ తల్లి చిత్రపట్టానికి పాలాభిషేం చేశారు. గత ప్రభుత్వం రాజసం ఉట్టిపడే తెలంగాణ తల్లి నమూన ఏర్పాటు చేసి విగ్రహాలు నిర్మిస్తే ఆ రూపాన్ని మార్చిన కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాలరాసేలా అతిపెద్ద అపచారం చేసిందని అవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడూ జరిగినా... ఘంటాపథంగా 100 సీట్లతో కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన మొదటి రోజునే సచివాలయం ముందు ఏర్పాటుచేసిన రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని సకల మర్యాదలతో గాంధీభవన్‌కు తరలించడం ఖాయమన్నారు. భస్మాసుర హస్తం చూపుతున్న కాంగ్రెస్ తల్లిని తెలంగాణ తల్లిగా కీర్తీస్తున్నారో.. ఆ విగ్రహాన్ని కూడా గాంధీభవన్‌కు పంపిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ తల్లి చిత్రాలను చూసి సోషల్ మీడియాలో జోకులు పేలుతున్నాయని కేటీఆర్ వివరించారు. స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో జనించిన తెలంగాణ తల్లి తెలంగాణ ఉద్యమ ఉద్వేగానికి ప్రతీకగా



నిలుస్తుందన్నారు. భాషను వెక్కిరించి, తెలంగాణ నటీనటులను జోకర్లుగా చిత్రీకరించి, ఆటపాటలను ఈసడించుకుని, పెద్దమ్మ, పోచమ్మ, మైసమ్మ, బోనాలను వెక్కిరించిన వారి కండ్లు మూతపడేలా ఉద్యమించిన తెలంగాణతల్లి గుర్తుకు వస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అపచారానికి నిరసనగా తెలంగాణ తల్లి చిత్రపట్టానికి పాలాభిషేం చేస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్ నాయకులు భిక్షం రెడ్డి, రాయల వెంకటేశ్వర్లు, రాంభద్రం, మియా, బోస్ వెంకన్న, పాండు నాయక్, బాలు, కాడెం బాబు, ప్రశాంత్, శ్రీనివాస్ నాయక్, వెంకట్ రెడ్డి, రాంబాబు, తేజావత్ రమేష్, గౌస్, చంటీ తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలగా స్పష్టమైన లక్ష్యంతో ముందుకెళ్లాలి

- కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రతాప్ రెడ్డి

**వరంగల్ వాయిస్, కేయూ :** "స్పష్టమైన పట్టుదల, నమ్మకం, లక్ష్యం తో ముందుకు" వెళ్లాలని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో మంగళవారం ఉదయం "విశ్వవిద్యాలయ పర్సన్స్ విత్ డిఫరెంట్లి ఎబెల్డ్ సెల్" ఆధ్వర్యంలో "అంతర్జాతీయ డిఫరెంట్లి ఎబెల్డ్ దినోత్సవం" సందర్భంగా సంచాలకులు డాక్టర్ ఎ.రాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. న్యాయపరంగా, చట్ట పరంగా రావలసిన అవకాశాలను తీరుస్తానన్నారు. పరిపాలన భవనంలో లిఫ్ట్ సౌకర్యం, విభాగాలు, కార్యాలయాలు, ఆఫీస్ లలో ర్యాంప్ లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. వివిధ ప్రభుత్వ సంస్థల నుంచి రావలసిన నిధులు రాబడుతమన్నారు. పాలక మండలి సభ్యురాలు కే. అనితారెడ్డి





ప్రత్యేక అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ డిఫరెంట్లి ఎబెల్డ్ పర్సన్స్ వారి బలాలను గ్రహించాలని వాటిపై గట్టి నమ్మకం ఉండాలన్నారు. ఇతరుల జాలి అవసరం లేదని, వారి హక్కులపై గట్టి వాదన ఉండాలని చెప్పారు. క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి. సురేష్ లాల్, రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి పాల్గొనగా డిసెంబర్ 2023 నుంచి డిసెంబర్ 2024 మధ్య పీహెచ్ డీ పూర్తి చేసిన డాక్టర్ ఆర్.శంకర్ నాయక్, డాక్టర్ బి.సంజీవ్, డాక్టర్ ఎన్.శంకర్, డాక్టర్ ఫ. నరేష్, డాక్టర్ పి. శివకృష్ణ ను శాలువా, జ్ఞాపిక తో సన్మానించారు. ఈ నెల 5న కంబోడియా దేశంలో లో నిర్వహించిన పారా త్రో బాల్ క్రీడలలో విజయం సాధించిన క్రీడా కారులు డి.రమాదేవి, ఎం.కృష్ణవేణి, డి.భాగ్య, కే.జ్యోతి, డి.శ్రీనివాస్, జి.ప్రశాంత్ ను సన్మానించారు. డాక్టర్ శ్రీధర్ కుమార్ లోడ్ తో పాటు పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేపు జిల్లా స్థాయి గణిత ప్రతిభ పోటీలు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ గణిత ఫోరం హనుమకొండ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి గణిత ప్రతిభ పరీక్ష పోటీలు నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి, హనుమకొండ ఉత్తర్వుల మేరకు తెలంగాణ గణిత ఫోరం హనుమకొండ ఆధ్వర్యంలో డిసెంబర్ 5న గణిత ఫోరం మండల బాధ్యుల ద్వారా జిల్లాలోని అన్ని మండలాలలో ఏక కాలంలో 10వ తరగతి విద్యార్థులకు మండల స్థాయిలో గణిత ప్రతిభా పరీక్ష నిర్వహించడం జరిగింది. అందులో ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రతి మండలం నుంచి మూడు కేటగిరీల ద్వారా 6 లేదా 9 మందిని జిల్లా స్థాయి గణిత ప్రతిభ పరీక్షకు ఎంపిక చేశారు. ఈ మండల స్థాయిలో ప్రతిభావంతులైన విద్యార్థులను, వారి గణిత ఉపాధ్యాయులను డిసెంబర్ 11 నాడు జిల్లా స్థాయిలో జరుగు గణిత ప్రతిభా పరీక్షకు తెలంగాణ గణిత ఫోరం హనుమకొండ జిల్లా సాదరంగా ఆహ్వానిస్తోంది. . హంటర్ రోడ్డు జూపార్క్ ఎదురుగా గల రీజినల్ సైన్స్ సెంటర్, వరంగల్ లో ఉదయం 9:30 నుండి సాయంత్రం 4:30 వరకు వివిధ కార్యక్రమాలు కొనసాగుతాయి. హాజరైన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మధ్యాహ్న భోజన వసతి కూడా ఏర్పాటు చేశారు. విద్యార్థులకు జిల్లా స్థాయి గణిత ప్రతిభ పరీక్షతో పాటు సైన్స్ మ్యూజియం సందర్శన, గణిత విషయ నిష్ణాతులతో చర్చ ఉంటుంది. జిల్లాలోని 14 మండలాల నుండి 90 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ జిల్లా స్థాయి పోటీలో పాల్గొంటారు. వీరి నుంచి తొమ్మిది మంది విద్యార్థులను రాష్ట్రస్థాయి ప్రతిభా పరీక్షకు





పంపించడం జరుగుతుంది. ఎంపికైన విద్యార్థులకు ప్రతిభా పత్రాలతో పాటు క్యాష్ అవార్డులు, మెమెంటోలు కూడా జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా బహుకరించబడతాయి. కాబట్టి, మండలంలో గెలుపొందిన ప్రతి విద్యార్థిని ఆయా గణిత ఉపాధ్యాయులు జిల్లా స్థాయి పరీక్షకు తీసుకురావలసిందిగా తద్వారా విద్యార్థుల్లో గణిత స్ఫూర్తిని కలిగించవలసిందిగా తెలంగాణ గణిత ఫోరం, హనుమకొండ జిల్లా అధ్యక్షులు తౌటం భాస్కర్, ప్రధాన కార్యదర్శి బోయినపల్లి మహేష్ , కోశాధికారి పుల్లూరు మల్లికార్జున్ లు కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్లు కందగట్ల సురేశ్, కంది శ్రీనివాస్ రెడ్డి, హనుమకొండ మండల బాధ్యులు అనిశెట్టి పరమేశ్వర్, పాశం రాజిరెడ్డి, సీనియర్ గణిత ఉపాధ్యాయులు బేతి రమేష్, జిల్లా బాధ్యులు, మిగతా మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తిని చాటాలి

**ఎల్కతుర్తి స్పెషలాఫీసర్ శ్రీనివాసులు**

**ఘనంగా సీఎం కప్ మండల స్థాయి పోటీలు**



**వరంగల్ వాయిస్, ఎల్కతుర్తి :** విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని చాటాలని ఎల్కతుర్తి మండలం స్పెషల్ ఆఫీసర్ సీహెచ్ శ్రీనివాసులు అన్నారు. సోమవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కార్మెల్ పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాసులు మాట్లాడారు. గ్రామస్థాయి క్రీడాకారులు వెలుగులోకి తీసుకొచ్చేందుకు ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేకత అతిథిగా పాల్గొన్న హనుమకొండ జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ గుగులోతు అశోక్ కుమార్ మాట్లాడుతూ మండల స్థాయిలోనే ఔత్సాహిక క్రీడాకారులను వెలుగులోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో 20 క్రీడాంశాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోటీల చైర్మన్, ఎంపీడీవో ఎన్.విజయకుమార్ మాట్లాడుతూ ఈ మండల స్థాయి పోటీలు మూడు రోజులపాటు జరుగుతాయని చెప్పారు. మొదటి రోజు కబడ్డీ వాలీబాల్ ఖోఖో, ఫుట్ బాల్, అథ్లెటిక్స్ , యోగాలు పోటీలు నిర్వహించామని చెప్పారు. మంగళవారం ఈ ఐదు గేమ్స్ తో పాటు మరో 16 గేమ్ లలో సెలక్షన్ నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జగత్ సింగ్, సీఐ పులి రమేష్, ఎస్సై రాజ్ కుమార్, కార్మెల్ ప్రిన్సిపాల్ సిస్టర్ లీజల్, స్పోర్ట్స్ అబ్జర్వర్ పి.వెంకట్. పీడీలు, పీఈటీలు తాళ్లపల్లి రాముడు, భోగి సుధాకర్, జి.ప్రేమ్ ప్రసాద్, ఎం.ధనలక్ష్మి, కిరణ్ రావు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# పడిపూజలో ఎర్రబెల్లి దయాకర్ పూజలు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** కల్లెడ గ్రామంలో శోభ పరమేశ్వరరావు దంపతులు మంగళవారం మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ మహ పడిపూజలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని అయ్యప్పకు ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ మనోజ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ రాజేశ్వరరావు, నాయకులు శ్రీనివాస్, వెంకటరాజు శ్యామ్, రాజు, శ్రీనివాస్, విజయ్ తదితరులు పాల్గొన్నార.

# గుట్కా విక్రయాలపై పోలీసుల దాడి

**రూ. 1,78,000 సొత్తు స్వాధీనం**




**వరంగల్ వాయిస్, క్రైం సుబేదారి :** ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా గుట్కా విక్రయాలు జరుపుతున్నట్లు టాస్క్ ఫోర్స్ బృందం విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని టాస్క్ ఫోర్స్ పోలీసులు జీవన్జీ విజయ (70) కిరాణ దుకాణం, R/o ఇంద్రానగర్, సుబేదారి వాసి పై పోలీసులు దాడి చేసి సొత్తును స్వాధీనం చేసుకున్నారు. గుట్కా మొత్తం విలువ సుమారు రూ.1,78,000 ఉంటుందని తెలిపారు. దాడి పూర్తయిన తర్వాత నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి చర్యల కోసం సుబేదారి పోలీసులకు అప్పగించారు. ఈ దాడిలో టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ కె.శ్రీధర్, టాస్క్ ఫోర్స్ టీమ్, సుబేదారి పోలీసులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడోత్సవాలు ప్రారంభం



**వరంగల్ వాయిస్, దామెర :** సీఎం కప్ టోర్నమెంట్స్ లో భాగంగా మంగళవారం దామెర మండలంలో క్రీడోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ క్రీడల్లో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ లాంటి క్రీడలను మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులతో నిర్వహించారు. ఈ క్రీడలను మండల స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ ఆర్.బాలరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కమిటీ కన్వీనర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, మెంబర్స్ అయినటువంటి ఎమ్మార్వో జ్యోతి వరలక్ష్మి దేవి, ఎంఈఓ రాజేష్ కుమార్, ఎంపీఓ రంగాచారి, పీడీ దేవేందర్, లక్ష్మి నారాయణ, రాజేశ్వర్ మండల ఇంచార్జి రమేష్, పంచాయతీ కార్యదర్శులు మనోహర్, నరేష్, సరళ పాల్గొన్నారు.

## పరిశుభ్రత నిర్వహణ శిక్షణ శిబిరం




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పట్టణంలోని ప్రభుత్వ బాలుర సాంఘిక సంక్షేమ వసతి గృహంలో మంగళవారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ ఆదేశానుసారం వసతి గృహ అధికారులకు, వసతి గృహ నాల్గవ తరగతి సిబ్బందికి వ్యక్తిగత పరిశుభ్రత మరియు గృహ పరిశుభ్రత నిర్వహణపై శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ శిక్షణ శిబిరంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ సారంగపాణి, డాక్టర్ నాగేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యమని, హాస్టల్లో ఉన్న పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే, పిల్లలు తినే ముందు, తిన్న తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవాలని, ఆకుకూరలను పరిశుభ్రంగా కడగాలని, వండే వంట సామాగ్రి శుభ్రంగా ఉండాలని, వేడి ఆహార పదార్థాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ సారంగపాణి, హెల్త్ ఎడ్యుకేటర్స్ కేవీ.రాజు, పురుషోత్తం, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కోఆర్డినేటర్ మహేశ్వరి, వైద్యాధికారి డాక్టర్ కిరణ్మయి, దీపిక, సూపర్ వైజర్ పుష్పలీల, ఏఎన్ఎం ఉమారాణిపాల్గొన్నారు.

## మహిళలపై దాడి సరికాదు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణంలో జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జి వెల్తూరి నగేష్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. హైదరాబాద్ కోఠిలోని డీఎంవీ కార్యాలయం వద్ద శాంతియుతంగా తమ హక్కుల గురించి ధర్నా చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ఆశా వర్కర్ల పై పోలీసుల తీరు సరికాదన్నారు. మహిళల అని చూడకుండా చేయి వేసి అమానుషంగా ప్రవర్తించిన విధానాన్ని వెల్తూరి నగేష్ తీవ్రంగా ఖండించారు. పోలీసు వ్యవస్థ ప్రభుత్వానికి బానిసగా పని చేస్తుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ అంటే ప్రజలకు అపారమైన గౌరవం ఉందని, అలాంటి పేరును ఈ ప్రభుత్వం చెడగొడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాలుకుర్తి నియోజకవర్గం నాయకులు పల్లెర్ల రమేష్, తొర్రూర్ మండల నాయకులు గట్ల సతీష్, గాడిపెల్లి సంతోష్ పాల్గొన్నారు.

# చరిత్రను మార్చాలనుకునేది మూర్ఖులే

### ● కేయూ బీఆర్ఎస్వీ ఇంచార్జి జెట్టి రాజేందర్



**వరంగల్ వాయిస్, కేయూ క్యాంపస్ :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాలరాసేలా కాంగ్రెస్ ప్రభుత్వం అతి పెద్ద కుట్ర పన్నిందని అందుకు తార్కాణమే బతుకమ్మను తెలంగాణ తల్లి నుండి వేరు చేయడమని బీఆర్ఎస్వీ కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి జెట్టి రాజేందర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా తెలంగాణ సచివాలయ ఆవరణలో కాంగ్రెస్ తల్లి విగ్రహం మాదిరిగా తెలంగాణ తల్లిని ఆవిష్కరించి అపచారం చేసిందని అందుకు పరిహారంగా బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు క్యాంపస్ మొదటి గేటు వద్ద తెలంగాణ తల్లి చిత్రపటానికి విద్యార్థి నాయకులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం రాష్ట్ర విద్యార్థి విభాగం సీనియర్ నాయకులు డా.పాలమాకుల కొమురయ్య, యూనివర్సిటీ బీఆర్ఎస్వీ ప్రెసిడెంట్ బైరపాక ప్రశాంత్, హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ డా.అరూరి రంజిత్ లు మాట్లాడుతూ బతుకమ్మను మాయం చేయడం తెలంగాణ ఆస్తిత్వంపై జరుగుతున్న దాడికి పరాకాష్ట అన్నారు. యావత్ జాతిని జాగృత పరిచిన తెలంగాణ తల్లి ఒక పార్టీకో, వ్యక్తికో సంబంధించినది కాదు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఆస్తిత్వానికి చిహ్నాలైన బతుకమ్మను, బతుకమ్మ చీరలను, బతుకమ్మ ఆటపాటలను చెరిపి, రానున్న రోజుల్లో తెలంగాణను మాయం చేసే కుట్రలకు తెగబడుతున్నదని వారు మండిపడ్డారు. ఆలిని మార్చిన దుర్మార్గులు ఉంటారు కానీ, తల్లిని మార్చిన మూర్ఖులు ప్రపంచంలో ఎక్కడా లేరు. ఉద్యమ సమయంలో వేల కొద్ది తెలంగాణ తల్లి విగ్రహాలను ఊరురా ఏర్పాటు చేశారు. ఎవరు అభ్యంతరం చెప్పారని తెలంగాణ తల్లి రూపాన్ని మార్చారు? ప్రభుత్వాలు మారినప్పుడల్లా.. తలరాతలు మారాలే తప్ప.. తల్లులను మార్చడం అతి పెద్ద తప్పు. ప్రభుత్వం మారితే తెలుగు తల్లి మారిందా? కాంగ్రెస్ నుంచి బీజేపీ వస్తే భరతమాత మారిందా..? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ బీఆర్ఎస్వీ నాయకులు పిన్నింటి విజయ్ కుమార్, రత్నం అశోక్, రోహిత్, విష్ణు, కాంక్షిత్, రాకేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ సెంటర్ తనిఖీ



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తొర్రూరు మండలంలోని గుర్తూరు గ్రామంలో ఐకేపీ సెంటర్ ను తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మాజీ వైస్ ఎంపీపీ ఇట్టే శ్యామ్ సుందర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఆశాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** లెప్రసి సర్వే, పల్స్ పోలియో కార్యక్రమాల బకాయి డబ్బులు చెల్లించాలని, ఫిక్స్డ్ వేతనం రూ.18 వేలతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లనీయకుండా సీఐటీయూ జిల్లా, మండల నాయకత్వాన్ని, ఆశా లీడర్లను, వర్కర్లను అర్ధరాత్రి నుండి అక్రమంగా అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అణచివేత ధోరణికి అద్దం పడుతుందని, ఈ చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని సీఐటీయూ జిల్లా కమిటీ తరుపున జిల్లా కోశాధికారి సమ్మెట రాజమౌళి అన్నారు. సోమవారం అర్ధరాత్రి నుంచి సీఐటీయూ జిల్లా నేతలు కుంట ఉపేందర్, ఆకుల రాజు, కుమ్మరికుంట్ల నాగన్నలతో పాటు మంగళవారం ఉదయం జిల్లా వ్యాప్తంగా సీఐటీయూ నాయకులను, ఆశా వర్కర్లలను అక్రమంగా అరెస్టులు చేసి వివిధ పోలీసు స్టేషన్ లకు తరలించారు. ఈ నేపథ్యంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆశాల సమస్యలను పరిష్కరించకపోగా, వారికోసం నిరంతరం పోరాడుతున్న సీఐటీయూ జిల్లా, మండల నేతలతో పాటు, వివిధ మండలాల్లో ఆశా కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేశారని వివరించారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని తెలిపారు. ప్రజా పాలన అంటే నిర్బంధించడమా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని, ఆశాల ఆగ్రహానికి గురిగాక తప్పదని హెచ్చరించారు.


# రైతులను దోచుకుంటున్న మిల్లర్ల పై చర్యలు తీసుకోవాలి

### ➲ సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు డి.తిరుపతి



**వరంగల్ వాయిస్, దామెర :** రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలులో మిల్లర్ల దోపిడిని అరికట్టి సకాలంలో రైతులకు బోనసుతో కలిపి డబ్బులను అకౌంట్లలో జమ చేయాలని సీపీఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు డి.తిరుపతి డిమాండ్ చేశారు. దామెర మండలంలోని కొనుగోలు కేంద్రాలను వారు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి అనేక ఒడుదొడుకులను తట్టుకొని వరి ధాన్యాన్ని పండిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో సరైన కనీస ఏర్పాటు లేకపోవడం వల్ల మిల్లర్ల చేతిలో బందీలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుంటి సాకులతో బస్తాకు రెండు కేజీల నుంచి 5 కేజీల వరకు కోత విధిస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తూ దోచుకుంటున్నారని, అదేమని రైతులు ప్రశ్నిస్తే ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యంలో మాకు బియ్యం రావడం లేదని చెబుతున్నారని, ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లీనర్లు, పరదాలు, తేమ యంత్రాలు అందుబాటులో లేవన్నారు. రోజుల తరబడి కొనుగోలు సెంటర్లలో, రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టి కుప్పచేసి కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ కొరబడిందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు పోసిన ధాన్యంలో 10శాతం కూడా కాంటాలు కాని వైనం నెలకొన్నదని పీఏసీఎస్, ఐకేపీ కొనుగోలు సెంటర్లలో ఇదే తంతు కొనసాగుతోందన్నారు. ధాన్యం కాంటాలు అయినా లారీల కోసం రైతులు వేచి చూడాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. వాతావరణ మార్పు, వర్ష సూచనతో రైతుల్లో పెరుగుతున్న ఆందోళన చెందుతున్నారని, తరుగు పేరుతో మండలంలోని అన్నపూర్ణ ఇండస్ట్రీల్ కింటాకు 5 కేజీల ధాన్యం తీసుకుంటుందని అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బొచ్చు కళ్యాణ్, కె.వేణు, రైతులు కళ్యాణి, ఉప్పలయ్య పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ సినిమా
మంగళవారం 10 డిసెంబర్ 2024
7



# అందమైన లొకేషన్‌లో..

## గేమ్‌ఛేంజర్ పాట చిత్రీకరణ

గ్లోబల్ స్టార్ రాంచరణ్, స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో వస్తోన్న సినిమా గేమ్‌ఛేంజర్. బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2025 జనవరి 10న తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవలే నానా హైరానా సాంగ్ విడుదల చేశారని తెలిసిందే. ఈ పాట అందమైన లొకేషన్స్ లో రాంచరణ్, కియారా అద్వానీ మధ్య కలర్‌ఫుల్‌గా సాగుతుంది. తాజాగా ఈ సాంగ్ మేకింగ్ వీడియోను, స్టిల్స్‌ను సోషల్ మీడియా ద్వారా అందరితో షేర్ చేశాడు రాంచరణ్. ఈ వీడియో, స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. గేమ్ ఛేంజర్‌లో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.




# నాగబాబుకు మంత్రి పదవి



నటుడు, నిర్మాత, జనసేన ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబుకు ఏపీ కేబినెట్‌లో చోటు దక్కింది. ఆయనను మంత్రివర్గంలోకి తీసుకుంటున్నట్టు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఇంతకీ నాగబాబుకు ఏ శాఖను కేటాయిస్తారని సినీ, రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ఏపీ కేబినెట్‌లో 24 మంది మంత్రులున్నారు. ఏపీ అసెంబ్లీ స్థానాల ప్రకారం 25 మందిని మంత్రి వర్గంలోకి తీసుకునే వీలుంది. మిగిలిన ఆ ఒక్క మంత్రిపదవిని తాజాగా నాగబాబుతో భర్తీ చేయాలని నిర్ణయించారు. జనసేన చీఫ్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విజ్ఞప్తి మేరకు నాగబాబును కేబినెట్‌లోకి తీసుకోవాలని నిర్ణయించినట్టు సమాచారం.

# ఓటీటీలోకి తంగలాన్ స్ట్రీమింగ్

కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ కాంపౌండ్ నుంచి వచ్చిన చిత్రం తంగలాన్. హిస్టారికల్ డ్రామాగా పా రంజిత్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో మాళవికా మోహనన్, పార్వతి తిరువొత్తు ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషించగా.. పశుపతి, డానియెల్ కల్టగిరోన్ కీలక పాత్రలు పోషించారు. ఆగస్టు 15న తెలుగు,తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఓటీటీ ప్రీమియర్ అప్‌డేట్ వచ్చేసింది. 100 రోజుల తర్వాత ఓటీటీలోకి వచ్చేసింది. ప్రస్తుతం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో ప్రీమియర్ అయింది. ప్రస్తుతం తమిళం, తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. మరి ఓటీటీలో తంగలాన్‌కు ప్రేక్షకులను ఎలాంటి స్పందన వస్తుందనేది చూడాలి. ఇంకేంటి తంగలాన్‌పై మీరూ లుక్కేయండి. ఈ మూవీని స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కేఈ జ్ఞానవేల్ రాజా తెరకెక్కించగా.. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు.



# వర్మకు ముందస్తు బెయిల్ మంజూరు



టాలీవుడ్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మకు ఏపీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. వర్మపై నమోదైన మూడు కేసుల్లో ముందస్తు బెయిల్ మంజూరైంది. వర్మపై ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫొటోలు మార్ఫింగ్ చేసి ఎక్స్‌లో పోస్ట్ చేసిన ఘటనలో ప్రకాశం జిల్లా మద్దిపాడు పీఎస్‌లో కేసు నమోదైన విషయం తెలిసిందే.. దీంతోపాటు సినిమా పోస్టర్లపై అనకాపల్లి, తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లలో వర్మ మీద కేసులు నమోదు కాగా.. తాజాగా ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. మద్దిపాడు పీఎస్‌లో నమోదైన కేసులో ఏపీ పోలీసులు పలు మార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ.. విచారణకు హాజరుకాని వర్మ ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా దాఖలు చేశాడు. ఇటీవలే ఈ కేసులో రాంగోపాల్ వర్మకు ఏపీలో హైకోర్టులో ఊరట లభించింది. ఇటీవల ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఆర్జీవీ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేపట్టిన కోర్టు ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం ముందస్తు బెయిల్ పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# రామాయణంలో.. మరో అగ్రనటుడు



బాలీవుడ్ నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ నిర్మిస్తున్న చిత్రం 'రామాయణ'. రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవి , యశ్ ఈ చిత్రంలో నటిస్తున్నట్లు ఇప్పటికే అధికార ప్రకటన వచ్చింది. ఇటీవల రాముడి పాత్ర పోషిస్తున్న రణ్‌బీర్ కపూర్ పాత్రకు సంబంధించి కీలక సన్నివేశాల చిత్రీకరణ పూర్తయింది. అయితే మిగతా నటులు ఎవరనేది ఇప్పటిదాకా ఎలాంటి అప్‌డేట్ లేదు. తాజాగా నిర్మాణ సంస్థ లేటెస్ట్ అప్‌డేట్ ఇచ్చింది. బాలీవుడ్ సీనియర్ నటుడు సన్నీదేవోల్ కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఈ సినిమా కచ్చితంగా అందరికీ నచ్చుతుందని చెప్పారు. ''అవతార్', 'ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్' తరహాలో రామాయణ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. చాలా పెద్ద ప్రాజెక్ట్‌గా ఇది తెరకెక్కుతుంది. అద్భుతమైన విజువల్స్‌తో ప్రేక్షకులను మరో ప్రపంచంలోకి తీసుకెళ్తారు. వీఎఫ్‌ఎక్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. కచ్చితంగా ప్రేక్షకులకు నచ్చుతుంది. అందరూ దీన్ని ఇష్టపడతారు' అని చెప్పారు. అయితే తాను ఏ పాత్రలో కనిపిస్తారనే విషయం మాత్రం ఇప్పుడే చెప్పనని సన్నీదేవోల్ అన్నారు. ఆయన హనుమంతుడి పాత్రలో కనిపించనున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో రణ్‌బీర్ కపూర్ మాట్లాడారు. ఎంతోమంది ప్రతిభగల కళాకారులు ఈ సినిమాకు పని చేస్తున్నారు. ఫస్ట్ పార్ట్‌కు సంబంది?ంచి నా పాత్ర షూటింగ్ పూర్తయింది. త్వరలోనే రెండో భాగాన్ని మొదలుపెట్టనున్నాం'' అన్నారు. ఇందులో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్ కనిపించనున్నారు. హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, క్కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్‌సింగ్ నటించనున్నట్లు తెలుస్తోంది. దీని వీఎఫ్‌ఎక్స్ కోసం నితేశ్ తివారీ టీమ్ ఆస్కార్ విన్నింగ్ కంపెనీ డీఎన్ఈజీతో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం.

# అధిక శబ్ధం చేస్తే కేసులే..

- ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ
- 263 సైలెన్సర్ల ధ్వంసం



**వరంగల్ వాయిస్, క్రైం :** ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను తొలగించి అధిక శబ్ధం వచ్చే వాటిని ఏర్పాటు చేస్తే పోలీస్ కేసులు నమోదు చేస్తామని వరంగల్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ హెచ్చరించారు. ఇందులో వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానిక్ పై కూడా క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. బుధవారం అదాలత్ జంక్షన్ లో అధిక శబ్ధం చేసే 263 ద్విచక్రవాహన సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో ధ్వంసం చేశారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్ధం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా గత కొద్ది రోజులుగా ట్రై సిటీ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక తనీఖీల్లో నిబంధనలు విరుద్ధంగా వ్యవహరించిన ద్విచక్రవాహనాలను గుర్తించి వారి నుంచి మార్పు చేసిన సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. వీటిని మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సాయంతో తొక్కించారు. ధ్వంసం చేసిన సైలెన్సర్లలో హనుమకొండకు చెందినవి 120 కాగా కాజీపేట 82, వరంగల్ 61 ఉన్నాయి. అనంతరం ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ మాట్లాడుతూ ద్విచక్ర వాహన సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమన్నారు. శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తనీఖీలు చేపట్టినట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ కంపెనీ నుంచి వచ్చిన సైలెన్సర్లను మాత్రమే వినియోగించాలన్నారు. సైలెన్సర్ మార్పు చేస్తే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. అట్టి వాహనదారులకు ఆర్టీఐ ద్వారా మూడు నెలలు లైసెన్సు రద్దు చేయడంతోపాటు అట్టి వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్లు రామకృష్ణ, సీతారెడ్డి, నాగబాబు, ఎసైలు క్రాంతికుమార్, రామారావుతో పాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# రాహుల్, ప్రియాంకను కలిసిన సీతక్క

**వరంగల్ వాయిస్, న్యూఢిల్లీ :** పార్లమెంటు ఆవరణలో కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క మంగళవారం భేటీ అయ్యారు. తెలంగాణలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, అమలవుతున్న సంక్షేమ పథకాలను మంత్రి సీతక్క రాహుల్ గాంధీకి వివరించారు. ఈ సందర్భంగా వయనాడ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ప్రియాంక గాంధీని కలిసిన సీతక్క ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు

# సీఎం కప్ పోటీలు ప్రారంభం

- ఓ సిటీలో గ్రౌండ్ లో నిర్వహణ
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలను వరంగల్ నగర పరిధిలోని ఓ సిటీ స్టేడియంలో మంగళవారం అధికారులు, ప్రజాప్రతినిధులు లాంఛనంగా ప్రారంభించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పోటీలను ప్రారంభించినట్లు కాశీబుగ్గ డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కప్ నిర్వహణలో భాగంగా అర్బన్ లెవెల్ స్థాయిలో వరంగల్, ఖిలా వరంగల్ మండలాలకు సంబంధించి క్రీడా పోటీలను ప్రారంభించామన్నారు. మూడు రోజులపాటు వివిధ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రారంభ రోజు ఖో–ఖో, వాలీబాల్ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చింతాకుల అనిల్, గుండు చందన పూర్ణ చందర్, అరుణ విక్టర్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం, ఇంచార్జి సీపీ రవీందర్ రాడేకర్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఎంఈఓలు, పీడీలు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ దుర్గాప్రసాద్ కు పితృ వియోగం

- పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, తూర్పు జర్నలిస్టులు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని రాజ్ న్యూస్ రిపోర్టర్, ఐజేయూ వరంగల్ జిల్లా కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్ తండ్రి కనకారావు ఎంజీఎంలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు కనకారావు పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. తక్షణసాయంగా రూ.25 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి కొండా దంపతుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసనిచ్చారు. కొండా మురళి వెంట నవీన్ రాజ్, కత్తెరశాల తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా వరంగల్ తూర్పు జర్నలిస్టుల పరపతి సంఘం అధ్యక్షుడు నరేందర్, మధు, పూర్ణతోపాటు పలువురు జర్నలిస్టులు దుర్గాప్రసాద్ ను కలిసి సానుభూతి వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు.

# ఎయిర్ పోర్ట్ పనులను త్వరగా ప్రారంభించాలి

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- కేంద్ర విమానయాన శాఖ మంత్రికి వినతి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** మామునూరు ఎయిర్ పోర్ట్ పనులను త్వరితగతిన ప్రారంభించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కోరారు. ఈ మేరకు మంగళవారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడిని న్యూఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్ట్ పనుల ప్రారంభం గురించి చర్చించారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా రెండేళ్లలో ఎయిర్ పోర్ట్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత అంతటి ప్రాధాన్యం ఉన్న వరంగల్ ను రెండో రాజధానిగా డెవలప్ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.4వేల కోట్లను విడుదల చేసినట్లు తెలిపారు. ఇప్పటికే కుడా మాస్టర్ ప్లాన్ కు ఆమోదం, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు భూములు ఇచ్చిన 863 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు ఎయిర్ పోర్టు పునరుద్ధరణ కోసం రూ.205 కోట్లతో భూసేకరణకు నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు రెండు సంవత్సరాల్లో విమానాల రాకపోకలు ప్రారంభం అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందుకు ఎంపీ కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.




# విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి

**సీడబ్ల్యూసీ సభ్యులు కజాంపురం దామోదర్**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** విద్యార్థులు పట్టుదలతో చదివి జీవితంలో ఉత్తమ దేశపౌరులుగా ఎదగాలని మోటివేషనల్, హనుమకొండ సీడబ్ల్యూసీ సభ్యులు కజాంపురం దామోదర్ అన్నారు. మంగళవారం తెలంగాణ బాలికల గురుకుల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 'సంస్కార వికాస శిక్షణ' కార్యక్రమంలో దామోదర్ ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం, మంచి అలవాట్లు, క్రమశిక్షణ ఉన్నతమైన వ్యక్తిత్వానికి ఎంతో అవసరమైనవన్నారు. ఈ సందర్భంగా పరికిపండ్ల వేణు, తేరాల యుగంధర్ ల మాట్లాడారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఓరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి అధ్యక్షత వహించగా తెలంగాణ గురుకులాల కోఆర్డినేటర్ సంపత్, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి మార్క రవీందర్, లక్ష్మీ నారాయణ, రాజేందర్, పాఠశాల స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com